



# తెహెలా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 105 | శుక్రవారం ,22 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


# మహిళా సాధికారతకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

-మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

-రుణమేళాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా వారోత్సవాలు

-మే 29న హైదరాబాద్‌లో మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఇంక్యుబేటర్ ప్రోగ్రాం



అక్షర నేస్తం: మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తం గా మహిళా వారోత్సవాలు నిర్వహించనుంది. రుణమేళాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణ. మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించనుంది. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాలు, సంస్థలు, యువతులు, బాలికలు, దివ్యాంగులు, వృద్ధులు తో 2లో..

# ధరణి' తెచ్చిన తిప్పలు తప్పిస్తాం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..



-నాడు దొరల గడీల్లో బందీ అయిన భూ రికార్డులు.. నేడు పేదల చేతుల్లోకి పట్టాలు

-రాష్ట్రాన్ని రూ.8.18 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా.. సంక్షేమానికి వెనకడుగు వేయం

-ఎన్నికల నాటి 'బొమ్మల ఇళ్ల' నాటకాలకు చెక్.. రూపాయి లంచం లేకుండా నేరుగా ఖాతాల్లోకే నగదు..

-సత్తుపల్లి ప్రజా దర్బార్‌లో గత పాలకుల దగాపై రెవెన్యూ మంత్రి పొంగులేటి నిప్పులు..

అక్షర నేస్తం: "గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల పేదలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి, భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - ప్రజా దర్బార్' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2లో..

# ఆర్టీసీ చైర్మన్‌గా ఉత్తమ్ పద్మావతిరెడ్డి



శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నేతలు

అక్షర నేస్తం: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకురాలిగా గుర్తింపు పొందిన ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ఈ కీలక బాధ్యతలు 2లో..

# తెలంగాణరాష్ట్రమహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి



-హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అధికారికంగా పదవీ బాధ్యతల స్వీకరణ

అక్షర నేస్తం: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని మహిళల భద్రత, హక్కులరక్షణే ధ్యేయంగా ఆమె ఈ కొత్త బాధ్యతల్లో అడుగుపెట్టారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల విజయలక్ష్మిని 2లో..




# రేవంత్ అబద్ధం చెప్పారా లేక బండి సంజయ్ అబద్ధం చెప్పారా?

-తన కొడుకుని తానే పోలీసులకు అప్పగించానన్న బండి సంజయ్

-భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారన్న రేవంత్ రెడ్డి

-ఇద్దరిలో ఎవరు చెప్పింది నిజమన్న ప్రవీణ్ కుమార్

అక్షర నేస్తం: పోక్సో కేసు నిందితుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్ట్ వ్యవహారం ఒక పెద్ద రాజకీయ రచ్చకు దారితీసింది. ఈ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు జరిగింది పోలీసు అరెస్ట్ కాదా? లాయర్ల సమక్షంలో జరిగిన సరెండరా? ఏది నిజం? అని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధం చెబుతున్నారా.. లేక కేంద్ర మంత్రి బండి సంజయ్ అబద్ధం చెబుతున్నారా? అని ఆయన 2లో..

# కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం.. పోటెత్తిన భక్తులు

-తొలి పుణ్యస్నానం ఆచరించిన కంచి పీఠాధిపతి, మంత్రులు

-12 రోజుల పాటు కొనసాగనున్న పుష్కర వేడుకలు

-గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమం ఇది

-భక్తుల కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



2

# హైదరాబాద్‌లో విద్యుత్ ప్రమాదాలు

## భట్టివిక్రమార్కకు వీహెచ్ కీలక సూచన



2

-నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలన్న వీహెచ్

-నిజాం కాలం నాటి వైర్లు ఉన్నాయన్న వీహెచ్

-ఈ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుందన్న వీహెచ్


# ఆర్టీసీ చైర్మన్‌గా ఉత్తమ్ పద్మావతిరెడ్డి...!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకురాలిగా గుర్తింపు పొందిన ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ఈ కీలక బాధ్యతలు రావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే నాయకురాలిగా ఆమెకు మంచి గుర్తింపు ఉందని నాయకులు పేర్కొంటున్నారు.ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆమె కృషి చేస్తారనే నమ్మకాన్ని పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ సేవల విస్తరణ,ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆర్థికంగా సంస్థను బలోపేతం చేసే దిశగా ఉత్తమ్ పద్మావతిరెడ్డి పనిచేస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించే దిశగా తెలంగాణ ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణరాష్ట్రమహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని మహిళల భద్రత, హక్కుల రక్షణే ధ్యేయంగా ఆమె ఈ కొత్త బాధ్యతల్లో అడుగుపెట్టారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల విజయలక్ష్మిని మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఇటీవలే అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి ఈ పదవిలో ఐదేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. గతంలో జీహెచ్‌ఎంసీ మేయర్‌గా సేవలందించిన అనుభవం విజయలక్ష్మికి ఉండటంతో, రాష్ట్రంలోని మహిళల సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత దిశగా కమిషన్‌ను ఆమె విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని అధికార పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# రేవంత్ అబద్ధం చెప్పారా లేక బండి సంజయ్ అబద్ధం చెప్పారా?



పోక్సో కేసు నిందితుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్ట్ వ్యవహారం ఒక పెద్ద రాజకీయ రచ్చకు దారితీసింది. ఈ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసలు జరిగింది పోలీసు అరెస్ట్ కాదా? లాయర్ల సమక్షంలో జరిగిన సరెండరా? ఏది నిజం? అని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధం చెబుతున్నారా.. లేక కేంద్ర మంత్రి బండి సంజయ్ అబద్ధం చెబుతున్నారా? అని ఆయన నిలదీశారు. అసలేం జరిగిందంటే... ఈరోజు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... "రోడ్డు మధ్యలో నాకాబందీ నిర్వహించి మరీ బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో రాజకీయం లేదు, పోలీసుల మాట నమ్మాలి" అని స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా నిన్న బండి సంజయ్ స్పందించారు. "నేనొక బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రిగా, రాజకీయ నాయకుడిగా నా కొడుకును నేనే నా లాయర్ల ద్వారా పోలీసులకు సరెండర్ చేశాను" అని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో "మనం రాష్ట్ర ముఖ్యమంత్రిని నమ్మాలా? లేక దేశ హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా?" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# మహిళా సాధికారతకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ఈ కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధుల విస్తరణ, సామాజిక భద్రత, ఆరోగ్యం, భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక సమావేశాలు అవగాహన కార్యక్రమాలు, మౌలిక వసతుల ప్రారంభోత్సవాలు జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్, రుణమేళాలు నిర్వహించనున్నారు. మే 29న హైదరాబాద్‌లో మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఇంక్యుబేటర్ ప్రోగ్రాం ప్రత్యేకంగా మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఇంక్యుబేటర్ ప్రోగ్రాం ప్రారంభం, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమం నిర్వహించనుండటం ఈ వారోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఆర్థిక అవకాశాలు విస్తరించే దిశగా ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.మహిళా సంఘాలను కేవలం పొదుపు సమూహాలుగా కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నడిపించే ఉత్పాదక శక్తులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలకు బ్యాంకు రుణాలు, జీవనోపాధి యూనిట్లు, సూక్ష్మ పరిశ్రమలు, వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు వంటి అవకాశాలను గ్రామ స్థాయికే తీసుకెళుతున్నామని చెప్పారు. మహిళల చేతుల్లో ఆదాయం పెరిగితే కుటుంబాలు బలపడటమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా మరింత పటిష్టమవుతుందని పేర్కొన్నారు. మహిళా వారోత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, నాయకత్వ వికాసానికి దోహదపడేలా రూపొందించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మహిళా వారోత్సవాలను అధికారులు మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా విజయవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. మే 25 - సౌర విద్యుత్ ప్లాంట్లు, ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు

- వికారాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, కె.ఆసిఫాబాద్ ప్రాంతాల్లో 0.5 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభం
- మహిళా సంఘాలచే నడిచే 450 బస్సుల ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం
- జిల్లా స్థాయిలో పోషకాహార అవగాహన కార్యక్రమాలు మహిళల స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు
- మహిళా సంఘాలకు బ్యాకింగ్ లోన్లు, వడ్డీ లేని రుణాలు విడుదల, ఉత్తమ సంఘాల సత్కారం
- 2026-27 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన
- అర్హులైన మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బాలికల గుర్తింపు
- మిగిలిన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చడం
- దివ్యాంగులు, వృద్ధ మహిళల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు
- టీన్ ఏజ్ బాలికలతో మాక్ పార్లమెంట్ నిర్వహణ
- మహిళా సంఘ భవనాలు, వర్క్ షెడ్లు, మహిళా గోదాముల నిర్మాణాలకు శంకుస్థాపనలు
- భూమి పూజలు, పనుల ప్రారంభోత్సవాలు
- హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ ప్రోగ్రాం ప్రారంభం
- మండల స్థాయిలో రుణమేళాలు
- మండల సమాఖ్యల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు
- కోళ్ల పెంపకం యూనిట్లు-500, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటు
- బ్యాంక్ లింకేజ్ ద్వారా ఆర్థిక సహాయం
- కమ్యూనిటీ ఎంటర్‌ప్రైజ్ ఫండ్ మద్దతు
- ఆయిల్ బండ్లు, నెక్ ఎగ్ కార్ట్స్ పంపిణీ
- దివ్యాంగులకు బ్యాటరీ వాహనాల పంపిణీ
- వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లు, షేడ్ నెట్లు, 185 గోదాముల నిర్మాణాలకు భూమి పూజ
- తేనెటీగల పెంపకం యూనిట్లు, బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ల గ్రౌండింగ్
- జిల్లా మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం
- గుర్తించిన ప్రాంతాల్లో పెట్రోల్ పంపుల భూమి పూజలు
- జిల్లా సమాఖ్యల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు
- టీన్ ఏజ్ బాలికలకు సైకిళ్ల పంపిణీ
- అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకున్న మహిళలకు సత్కారం
- ఆరోగ్య శిబిరాలు, మహిళలకు ఆరోగ్య పరీక్షలు
- మహిళల భద్రత కోసం ప్రత్యేక వింగ్ కార్యక్రమాలు
- పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ.

# ధరణి' తెచ్చిన తిప్పలు తప్పిస్తాం.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**నాడు కాగితాల మోసం.. నేడు అకౌంట్లలోకి కాసులు..**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. "అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నాం. గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయి. వచ్చే జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నాం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరుద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు. కాలపరిమితి లోగా భూముల కొలతలు.. పహానీల్లో పేర్లు సత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వే నంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహానీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు. అటవీ అడ్డంకులు వద్దు.. రైతులకు పూర్తి రక్షణ. రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళ్పెంట, రామచంద్రాపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 10-12 గ్రామాల్లో నెలకొన్న అటవీ-రెవెన్యూ భూముల వివాదాలపై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. "ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపే అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే" అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు

# కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం.. పోటెత్తిన భక్తులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ఈ రోజు ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. కంచి మఠం పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుణ్యస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 5:43 గంటలకు ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు పవిత్ర స్నానం చేశారు. తెలంగాణలో తొలిసారిగా జరుగుతున్న ఈ పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రమే కాళేశ్వరం. దేశంలో ప్రయాగ్‌రాజ్ తర్వాత ఇలాంటి త్రివేణి సంగమం ఉన్న రెండో ప్రదేశం ఇదే. ఇక్కడ స్నానం ఆచరిస్తే పాపాలు తొలగిపోయి, పునర్జన్మ నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ 12 రోజుల పుష్కరాలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 20 నుంచి 30 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విద్యుత్ ప్రమాదాలు.. భట్టివిక్రమార్కకు వీహెచ్ కీలక సూచన

హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కకు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు. పలు ప్రాంతాల్లో నిజాం కాలంనాటి విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. పాత వైర్ల కారణంగా కొన్నిచోట్ల విద్యుదాఘాతం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ లేని వాళ్ళకు ఈ ప్రమాదాల వల్ల చాలా నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రమాదాలు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో కొత్త వైర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాడైన కరెంట్ వైర్ల కారణంగానే నగరంలో తరుచూ విద్యుదాఘాతాలు, అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

## రాజీవ్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ అభివృద్ధి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్, టెలికాం రంగాల వైపు నడిపించి ఆధునిక సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ యువతను సాంకేతిక యుగానికి సన్నద్ధం చేసిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. మహాత్మగాంధీ,ఇందిరాగాంధీ లాంటి మహానాయకుల ఆశయాలతో పనిచేస్తూ దేశ సమగ్రత, ఐక్యత కోసం రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని సీఎం స్మరించుకున్నారు. పరిపాలనలో మహిళలకు భాగస్వామ్యం కల్పించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని నమ్మిన రాజీవ్ గాంధీ, స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకువచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే బాటలో ప్రస్తుత లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఇందిరాగాంధీ కుటుంబానికి తెలంగాణతో ఎంతో కాలంగా గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ అధికారిక నివాళి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి అంజలి ఘటించారు. మే 21న దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలోనే గాంధీ భవన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులు విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించాయి.

# రోడ్లపై వ్యాపారం చేస్తే కేసులే: ఎస్సై వార్నింగ్



మంత్రాలయం. మే (21) తెహెల్కా న్యూస్ :

భక్తులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రాలయం ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. రోడ్లపై వ్యాపారం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గురువారం ప్రధాన రహదారిపై తనిఖీలు చేపట్టి తోపుడు బండ్ల పైన వ్యాపారం చేసే సోడా బండ్లు, పండ్ల బండ్ల వ్యాపారులకు వార్నింగ్ ఇచ్చారు. రద్దీ రోజుల్లో రోడ్లను ఆక్రమించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన సోడా బండ్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:

ఆలేరు పట్టణంలో పలు సీసీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అ యిలయ్య శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలోని 7వ వార్డు మార్కండేయ కాలనీలో,9వ వార్డు బీరప్ప స్వామి ఆలయం వద్ద, వై కుంఠ దామమ్ వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి రవీందర్.



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

భువనగిరి పోలీస్ స్టేషన్ ను భువ నగిరి డివిజన్ బి.రవీందర్ సంద ర్శించి పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం,ప్రజ లకు అందిస్తున్న సేవలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషనర్ల తో రిసెప్షన్ అధికారి మరియు సి బ్బంది స్నేహపూర్వకంగా మర్యాద పూర్వకంగా మాట్లాడినప్పుడు ఫి ర్యాదుదారులు సంతృప్తి చెందడం తో పాటుపోలీస్ శాఖపై గౌరవ భా వం పెరుగుతుందని సూచించారు. ప్రజలకు త్వరితగతిన పారదర్శ కంగా సేవలు అందించాలని ఆదే శించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులు మరియు ఫైల్స్‌ను 5ఎ విధానం ప్రకారం క్రమబద్ధంగా ని ర్వహించాలని,స్టేషన్ పరిసరాల ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా మరి యు శుభ్రమైన వాతావరణంలో ఉంచాలని సూచించారు. రికార్డులు,ఫైల్స్ నిర్వహణపై ప్ర త్యేకంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భనలో భువనగిరి రూర ల్ ఎస్సై ఎం.అనిల్ కుమార్,ఎస్సై, కె. శివ శంకర్ రెడ్డి ,ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ సహాయం అందిస్తాం

**-ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చంద్ పాషా**

తెహల్కా హైదరాబాద్:

విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే భారతీయ విద్యార్థులు పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అనేక మంది విద్యార్థులు ఇమ్మిగ్రేషన్ సమస్యలు, న్యాయపరమైన అంశాలు, చదువు కొనసాగింపు, సరైన మార్గదర్శకత లేకపోవడం వంటి అనుకోని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీని వల్ల వారి విద్య భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఎందుకంటే చాలా మంది విద్యార్థులు విద్యా రుణాలు తీసుకుని, కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో విదేశాలకు వెళ్తున్నారు. అయితే విదేశాలకు చేరుకున్న తర్వాత భాషా సమస్యలు, సరైన మార్గదర్శకత లేకపోవడం, పరిమిత మద్దతు వ్యవస్థలు, సాంస్కృతిక అనుసరణలో ఇబ్బందులు, న్యాయపరమైన ఇమ్మిగ్రేషన్ సమస్యలు,విద్యా రుణాల కారణంగా



ఆర్థిక ఒత్తిడి , ఎదుర్కొంటున్నారని ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చంద్ పాషా తెలిపారు.. విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు బలమైన మద్దతు వ్యవస్థలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అవగాహన లోపం సరైన మద్దతు లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తనను సంప్రదించవచ్చని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ విషయంపై జోక్యం చేసుకుని ప్రభావిత విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ మాజీ నిజామాబాద్ ఎంపీ మధు గౌడ్ యాస్కీ, రాజ్యసభ సభ్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కె.ఆర్. సురేష్ రెడ్డిని కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు బలమైన మద్దతు వ్యవస్థలు ఏర్పరచాలని కోరారు. ఎంపీలు ఈ అంశాన్ని ప్రస్తావించి విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని షేక్ చంద్ పాషా విజ్ఞప్తి చేశారు. విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు భద్రంగా ఉండాలని, అనుకోని సమస్యల కారణంగా వారి భవిష్యత్తు ప్రభావితం కాకూడదని ఆయన పేర్కొన్నారు.

**విద్యార్థులకు న్యాయ సహాయం**

విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు షేక్ చంద్ పాషా ద్వారా సహాయం పొందవచ్చు. ఆయన కార్యాలయం ద్వారా విద్యార్థులకు న్యాయ సలహా, సరైన మార్గదర్శకత మరియు అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. సంబంధిత అధికారుల వద్ద సమస్యలను ప్రస్తావించడంలో కూడా సహాయం అందిస్తామని చెప్పారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఘనంగా క్రీడా దినోత్సవం

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన క్రీడా దినోత్సవం**

హైదరాబాద్, మే 21:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు" కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా "క్రీడా దినోత్సవం"ను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు మరియు అధికార యంత్రాంగం పర్యవేక్షణలో జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, యువత, క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని గచ్చిబౌలి జీఎంసీబీ స్టేడియం, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, జింఖానా గ్రౌండ్స్, సైక్లింగ్ వెలోడ్రోమ్ తదితర క్రీడా వేదికల్లో ఇంటర్ స్టేడియా కాంపిటీషన్స్ నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫెన్సింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, ఫుట్‌బాల్, చెస్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవి ఈ పోటీలను స్వయంగా పర్యవేక్షించారు. ఆమె వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలుసుకుని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. యువతతో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని వివిధ వర్గాల ప్రజల నుండి ఈ కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు, అన్ని వయస్సుల వారు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొనే అవకాశాలను కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు రవితేజ, సుజాత, శ్రీనివాస్, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు రవికుమార్, రాజ్‌వీర్, నందకిషోర్, కన్నం మధు, పీఆర్‌వో కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# నియోజకవర్గాల సమస్యలపై సమీక్ష సమావేశం

**-ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి,త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.**

ఎల్.బి.నగర్, మే 21,తేహల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ డివిజన్ పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు నియోజకవర్గాల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు అంశాలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధానంగా బైరామల్ గూడా చెరువు అభివృద్ధికి పూర్తి స్థాయి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. చెరువు అభివృద్ధి పనులకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయం ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.2 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన నిధులను వెంటనే విడుదల చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. హస్తినాపురం జంక్షన్ నుంచి సాగర్ కాంప్లెక్స్ వరకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద కూడా ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యపై కూడా ప్రత్యేకంగా స్పందిస్తూ, ఇటీవల కుక్కల దాడిలో ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను ప్రస్తావించారు. స్టెరిలైజేషన్ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. బి.ఎన్.రెడ్డి నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని సూచించారు. అలాగే టీకేఆర్ కాలేజ్ సమీపంలో ప్రతిపాదిత ఫ్లైఓవర్ ప్రస్తుతం అవసరం లేదని, ఆ ప్రతిపాదనను పునఃసమీక్షించాలని కోరారు. బీ.డి.రెడ్డి గార్డెన్ సమీపంలో భూ వివాదాల కారణంగా నిలిచిపోయిన స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హస్తినాపురం డివిజన్‌లోని ద్వారకా తిరుమల నగర్



ప్రాంతంలో ఒక మీటర్ పైప్‌లైన్ విస్తరణ చేపట్టి తాగునీటి సరఫరాను బలోపేతం చేయాలని కోరారు. అలాగే మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు సమీపంలోని పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ కోసం అటవీ శాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువుల వద్ద ఎస్టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసి చెరువుల సుందరీకరణ పనులు చేపట్టాలని కూడా ఎమ్మెల్యే కోరారు. ఈ సమస్యలపై సంబంధిత శాఖలు ప్రాధాన్యత ఆధారంగా స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 82,సంవత్సరాల వృద్ధురాలు అదృశ్యం

ఎల్బీనగర్,నాగోల్, మే 21,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

కేసు వివరాలు ఏమనగా, 21.05.2026న మధ్యాహ్నం 12.00 గంటలకు, ఎస్. సిద్దు కుమార్ భార్య, సుమారు 43 సంవత్సరాల వయస్సు, వృత్తి: గృహిణి, కులం: బెస్తా, నివాసం: జైపురి కాలనీ, సెల్: 9396549652 అయిన సూర్యవంశీ రాధిక నుండి ఒక ఫిర్యాదు అందింది. ఆ ఫిర్యాదులో, శంకర్ రావు భార్య అయిన తన అమ్మమ్మ జానాబాయి, సుమారు 82 సంవత్సరాల వయస్సు, గత కొన్ని రోజులుగా నాగోల్, జైపురి కాలనీ, నువ్వుల బండ, ఇంటి నెం. 2-5-66లో వారితో కలిసి నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. 16/05/2026న, ఆమె తల్లి జమునా బాయి తన అమ్మమ్మను తనతో పాటు తీసుకువెళ్ళడానికి వచ్చారు. అదే రోజు మధ్యాహ్నం సుమారు 03:00 గంటలకు, ఆమె అమ్మమ్మ వారి ఇంటి ముందు క్రింద కూర్చొని ఉండగా, ఆమె అక్కడి నుండి ఎక్కడికో వెళ్ళిందని ఇరుగుపొరుగు వారు తెలియజేశారు.




చీకటి పడిన తర్వాత కూడా ఆమె ఇంటికి తిరిగి రాలేదు. ఆమె చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికారు మరియు బంధువులను, స్థానికులను విచారించారు, కానీ ఆమె ఆచూకీ లభించలేదు. ఇంటి నుండి బయలుదేరేటప్పుడు, ఆమె మెరూన్ రంగు చీర మరియు జాకెట్ ధరించి ఉన్నారు. ఆమె తెలుగు, హిందీ, మరాఠీ మరియు కన్నడ భాషలు మాట్లాడగలరు. తప్పిపోయిన మహిళ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఎత్తు: సుమారు 5.5 అడుగులు, ఛాయ: తెల్లగా, ముఖం: గుండ్రంగా. అందువల్ల, చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అభ్యర్థించారు. అందుకని ఎఫ్ఐఆర్ 21.05.2026న మధ్యాహ్నం 12.00 గంటలకు స్వీకరించబడింది పై ఫిర్యాదులోని విషయాల ప్రకారం, మహిళ అదృశ్యం కేసుగా నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కోసం ఎం.శారద కు అప్పగించారు.

# భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఆధ్వర్యం లో ఈరోజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఆధ్వర్యం లో ఈరోజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ధాన్యం,కొనుగోలు కేం ద్రాల్లో నెలకొన్నతీవ్ర జాప్యం,మౌలి క వసతుల లేమి తరుగు-తేమ పే రుతో జరుగుతున్న దోపిడీని అరి కట్టి.యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్ర భుత్వం కొనుగోళ్లు చేపట్టాలని, స కాలంలో చెల్లింపులు,ధాన్యం లి ఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లే కుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి అన్ని డిమాండ్ చేసారు. పోచంపల్లిలో రైస్ మిల్లర్ల అంద రూ కుమ్మకూయి,రైతూ 300బస్తా లు పండించిన ధాన్యంలో 45బస్తా లు కోత పెడుతున్న మిల్లర్లపై జిల్లా కలెక్టర్ కి తెలియచేసారు. వెంటనే స్పందించి ఋూా ద్వారా స మాచారం తెలుసుకొని,రైతుల ను మోసం చేస్తున్న మిలర్ పైన చెర్య లు తీసుకొని రైతులకు నాయ్యం చేస్తాను అన్ని జిల్లా కలెక్టర్ అన్నా రు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ,తువ్మల మురళీ ధర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కదూరి అచ్చయ్య,చందా మహేం దర్ గుప్తా,జిల్లా ఉపాధ్యక్షులు ప న్నాల చంద్ర శేఖర్,జిల్లా కార్యదర్శి లు లక్ష్మీనారాయణ,కమిటీకారి కృష్ణ,తడిసిన



మల్లారెడ్డి, వైజంతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురా లు మాధురి చంద్ర,ఆనంద్ గౌడ్ , నరేష్,ముఖ్య నాయకులు పాల్గొ న్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలి : ఇప్ప ఉమారాణి







కామారెడ్డి, మే 21 :

జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు మరియు వారి సహాయకులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన దూరదృష్టి నాయకుడని పేర్కొన్నారు. యువతకు ఆయన ఎల్లప్పుడూ ఆదర్శమూర్తిగా నిలిచారని అన్నారు. అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి పదవిని చేపట్టి దేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందించారని కొనియాడారు. యువత రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించిన రాజీవ్ గాంధీ, ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు మరింత అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కొత్త ఒరవడులు తీసుకువచ్చి, దేశ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అలే మల్లికార్జున్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, కౌన్సిలర్లు అన్వర్, షేరు, రామ్మోహన్, గణేష్, సత్యం, సిద్దిక్, వాజిద్, అంజాద్, లడ్డు, సాయిలు, జావీద్, బబ్లు, మోతీలాల్, కో-ఆప్షన్ సభ్యులు గౌనె సునీత శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, చాట్ల రాజేశ్వర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడల వృత్తిపై కార్పొరేట్ కన్ను? తాడి ఫెస్టివల్‌కు వ్యతిరేకంగా పోరాటం-బందారం అనిల్ గౌడ్.

తెహెల్కా హైదరాబాద్ మే21 ప్రతినిధి:

గ్రేటర్ హైదరాబాద్ అఖిల భారత గౌడ్ సంఘం అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్ తాడి మ్యూజికల్ ఫెస్టివల్ పేరుతో గౌడల సంప్రదాయ వృత్తిని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ నెల 24న నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న ఈ కార్యక్రమం గౌడల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు.రామ్ దేవ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఈవెంట్ గౌడల జీవన విధానానికి విరుద్ధమని ఆయన అన్నారు.తాటి చెట్టు,కల్లుగీత వృత్తి గౌడల జీవనాధారం మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని స్పష్టం చేశారు.కల్లుగీత కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న సమయంలో,కార్పొరేట్ సంస్థలు తాడి పేరుతో భారీ ఈవెంట్లు నిర్వహించడం అన్యాయమని విమర్శించారు.సాధారణంగా కల్లు అమ్మితే కేసులు నమోదు చేసే ప్రభుత్వం,ఇదే పేరుతో కార్పొరేట్ ఈవెంట్లకు అనుమతులు ఇవ్వడంపై ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా బీసీల పక్షాన ఉంటే ముందుగా గౌడల జీవన హక్కులను రక్షించాలని సూచించారు.లేదంటే గౌడ జాతిపై జరుగుతున్న అన్యాయానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో, జరగబోయే "తాడి మ్యూజికల్ ఫెస్టివల్" కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను డిమాండ్ చేశారు.గౌడల వృత్తి,సంస్కృతి,ఆత్మగౌరవంపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి తగిన సమాధానం ఇస్తామని బందారం అనిల్ గౌడ్ స్పష్టం చేశారు.




బంగారం ధరలు

MANEPALLY DIGITAL GOLD APP

Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,59,930 | 10gms |
| 22 kt | ₹ | 1,46,600 | 10gms |
| SILVER | ₹ | 2,90,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


# బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ మీటింగ్ నిర్వహించిన పట్టణ పోలీసులు.



యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:

భువనగిరి పట్టణం లో బక్రీద్ పం డుగ ను ప్రశాంతంగా నిర్వహించు కోవాలని భువనగిరి పట్టణ ఇన్స్పె క్టర్ రమేష్ సూచించారు.పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశం లో పాల్గొని ఈ సందర్భంగా మాట్లా డుతూ... కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు రంజాన్ పండుగ లాగా బక్రీద్ పండుగను కూడ సంతోషం గా జరుపుకోవాలని అన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షిస్తున్న నాయినేని చంద్రకాంత్ రావు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 21

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రామాలయం గుడి రోడ్డు లో జరుగుతున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను సెక్షన్ మేనేజర్ అనిల్ తో కలిసి పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, కార్యక్రమంలో వారితో పాటు అల్లం మహేష్, పరమేష్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు

-జూన్ 16 వరకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

-సాయంత్రంలోగా ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రభుత్వ హామీ

తెహెల్కా మే21 ప్రతినిధి

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల పునరుద్ధరణ, గడువు పొడిగింపులో జాప్యంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన వెకేషన్ బెంచ్, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంపై ప్రశ్నలు సంధించింది. అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు హాజరై మీడియా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూన్ 16 వరకు పొడిగిస్తామని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సాయంత్రంలోగా జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు, అక్రిడిటేషన్ సమస్య కేవలం పిటిషనర్లకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించింది. ఇప్పటికే మే 31లోపు ప్రక్రియ పూర్తి చేస్తామని డివిజన్ బెంచ్ ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అనంతరం కోర్టు ఆదేశాలతో జూన్ 16 వరకు గడువు పొడిగించబడిందని గుర్తు చేసింది. అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపులో జాప్యం కారణంగా జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది బర్కత్ అలీ ఖాన్ కోర్టుకు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయం, అధికారిక సమావేశాలు, ప్రెస్ బ్రీఫింగ్‌లకు హాజరుకావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇది పాత్రికేయుల వృత్తి స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులపై ప్రభావం చూపుతోందని వాదించారు.జీవో 252 మరియు దాని సవరణలను సవాల్ చేస్తూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సహా పలువురు హైకోర్టును ఆశ్రయించారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 16, 2026కు వాయిదా వేసింది.

## గొప్ప మనసును చాటుకున్న చేగుంట మండల్ ఉప సర్పంచ్ల కోరం అధ్యక్షులు మహమ్మద్ రఫీ



తెహెల్కా మే21

గౌరవనీయులు చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ గొప్ప మనసుతో మన పెద్దమ్మ దేవాలయానికి విచ్చేసి దేవాలయానికి రంగుల నిమిత్తం తన వంతుగా రెండు లక్షల పదకొండు వేల రూపాయలు విరాళం ఒప్పుకోవడం జరిగింది. అందులో ఈరోజు 11 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది మిగతా రెండు లక్షలు (2,00,000) పెయింటింగ్ వేసే వాళ్లకు అడ్వాన్స్ ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా వారు గొప్ప మనసుతో అమ్మవారి ప్రతిష్టానంతరం ప్రతినెల ధూప దీప నైవేద్యం నిమిత్తం తన వంతుగా ప్రతినెల 5000 రూపాయలు ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. వారికి వడియారం ముదిరాజ్ సంఘం సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేసినారు.

### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో క్రీడా పోటీలు

తెహెల్కా మే21





ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ నెల 18-03-2026 నుండి 23-05-2026 వరకు యువజన మరియు క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా "ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే" కార్యక్రమాన్ని ఈరోజు సిరిసిల్ల మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, కరాటే, యోగా, అథ్లెటిక్స్, ఆర్చరీ మరియు కిక్ బాక్సింగ్ క్రీడల్లో మినీ స్టేడియంలో సమ్మర్ క్యాంప్ కోచింగ్‌కు హాజరవుతున్న బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఖేలో ఇండియా సెంటర్‌లో కబడ్డీ శిక్షణ పొందుతున్న బాలబాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, అడ్వకేట్ కైలాష్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ. రాందాస్ పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది బాలబాలికలు పాల్గొని ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు.

## రైతులు చనిపోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదా?

-మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

తెహెల్కా మే21



చిన్నశంకరంపేట: రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురైన రైతు రాజయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంమొద్దు నిద్ర పోతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, గవ్వల పల్లి సర్పంచ్ భూపాల సిద్దిరాములు, ఇమ్మడి నరేష్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పోచయ్య దయానంద్, నాయకులు పడాల శ్రీనివాస్ ప్రభాకర్ మహేష్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వీవోఏల వినతి




తెహెల్కా మే21

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ శ్రీలత, ఎస్సై బిట్ల పెర్సిస్ కు సమ్మె నోటీసును ఐకేపీ వీవోఏ లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏ లకు కనీస వేతనం రూ.25 వేలను నేరుగా ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం విస్మరిస్తోందని, తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయించుకుంటోందని వీవోఏ లు ఆవేదన వ్యక్తం చేశారు. సెర్ప్ అధికారులుగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షులు వినీత్, కార్యదర్శి ముత్తవ్వ, కోశాధికారి బండారి దేవేందర్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

తెహెల్కా మే21



వీణవంక మండలంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు ప్రక్రియలో అధికారులు, మిల్లర్లు కలిసి రైతులను "బి-కేటగిరి" పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మొక్కజొన్న రైతులను మార్కెట్లో మొక్కలు ఫుల్ ఉన్నాయి కాబట్టి మార్కెట్కు తీసుకురావద్దని ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులు మక్కలు ఎక్కడికక్కడే ఉన్నాయి.కాబట్టి వెంటనే వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చేసుకోవాలని కోరడం జరుగుతుంది అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో తగిన టార్పాలిన్లు లేకపోవడంతో వర్షాలు వస్తే ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వీణవంక ప్రధాన సమస్య ఇసుక లారీలు వల్ల రోడ్లు దుమ్ము దులితో ప్రజలు ఆరోగ్యం ఇబ్బంది ఉంటుంది కాబట్టి వాటిని వారిలో బంద్ చేసే విధంగా చూడాలని అధికారులను కోరడం జరిగింది . మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు సామాన్యుడు ఇల్లు కట్టుకున్న గాని మన మానేరు ఇసుక మనకే బంగారం కన్నా పిరమైపోయినది. కావున తాసిల్దారు దయ తలచి మన మండలంలోని మన గ్రామాలకు అన్నిటికీ ట్రాక్టర్లను కేసులు పెట్టకుండా చూడాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు , ఐటీ కన్వీనర్ వినోద్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ దాసరి భాస్కర్ ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు అప్పని కొమురయ్య, మండలం ఉపాధ్యక్షులు స్వామి మండల కార్యదర్శి ఎల్లా గౌడ్, సీనియర్ నాయకులు దామోదర్, వరికోలు రాజు, భూత్ అధ్యక్షులు దాసారపు అశోక్,దసారపు ఓదెలు, నాగుల శ్రీనివాస్, కంకణాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోదీపై రాహుల్ విమర్శలు నిరాశతో చేస్తున్న నీచ రాజకీయం

-భారత సురక్ష సమితి ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు

తెహెల్కా మే21



ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. జగిత్యాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయ్ బరేలిలో రాహుల్ గాంధీ మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లను ద్రోహులు అనడం తెలివి తక్కువ తనమని విమర్శించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దని, గాంధీ కుటుంబంతో సంబంధం లేకున్నా ఆ పేరు చెప్పుకోకపోతే రాజకీయాల్లో రాణించలేని అసమర్థుడు రాహుల్ అని విమర్శించారు.అంతర్జాతీయ పరిణామాలను గుర్తించకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు.దేశమే తన కుటుంబంగా పనిచేస్తున్న మోదీకి ఇతరుల సొమ్ములు, ఆస్తులు అక్కర్లేదని చెబుతూ ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్న ప్రధానిపై ఓటమి నిరాశతో నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని రాజు పేర్కొన్నారు. యుఎన్ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆహార భద్రత, సుస్థిర వ్యవసాయం, గ్రామీణా భివృద్ధికి మోదీ చేస్తున్న కృషిని గుర్తించి అగ్రికోలా మెడల్ తో సత్కరించిందని,దేశంలో ప్రతిపక్ష నాయకులు దీన్ని గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, గంద్ర ప్రవీణ్ రావు, బాశెట్టి దుబ్బరాజం, నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, ఆర్ఎస్ఎస్ వీరన్న,

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం







-శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి
-ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తెహెల్కా మే21

ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్

## పంట మార్పిడితో అధిక లాభాలు పొందండి

-మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్..


తెహెల్కా మే21 .



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని గురువారం వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో గల రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుంది. వ్యవసాయ పరిశోధన స్థానం ,ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డా. బి .రామ్ ప్రసాద్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంతో పాటు కొన్ని అంశాలైన తక్కువ యూరియా వాడండి. సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అని తెలిపారు. తదుపరి శాస్త్రవేత్త డా. జి . ఉషారాణి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే విషయాలు రైతులకు తెలిపారు. నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్ సూచించారు. అలాగే రైతుల యొక్క ముఖ్యమైన ఇబ్బందులకు సమాధానాలు తెలిపేరు . తదుపరి ఇఫ్కో సిబ్బంది ఐలయ్య వారి ఉత్పత్తుల గురించి వివరించారు. రైతుల ఇబ్బందులు తెలుసుకుని ప్రభుత్వానికి తెలియ చేస్తాం అని సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అచ్యుత్ సుమారు 62 మంది రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# క్రీడలు

## బుడ్డోడు కాదు బుల్డోజర్



మూడు దశాబ్దాల తర్వాత ఐపీఎల్ 2026లో ఈ తరం మేటి బౌలర్ల ముఖాల్లో మళ్లీ అలాంటి హావభావాలే కనిపిస్తున్నాయి. కారణం సరికొత్తగా దూసుకొచ్చిన మరో టీనేజర్ వైభవ్ సూర్యవంశీ. క్రికెట్ ప్రపంచంలో కొన్ని దృశ్యాలు కాలంతో సంబంధం లేకుండా అభిమానుల గుండెల్లో నిలిచిపోతాయి. 1991-92 సీజన్‌లో ఆస్ట్రేలియా గడ్డపై టీనేజర్‌గా సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ చేస్తుంటే.. ఆసీస్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ మెర్వ్ హ్యూస్ ముఖంలో కనిపించిన ఆశ్చర్యం, నివ్వెరపాటు క్రికెట్ అభిమానులకు ఇప్పటికీ గుర్తే. నాడు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రింగుల జుట్టు, అమాయకపు ముఖంతో ఉన్న కుర్ర సచిన్ కొట్టిన అద్భుత స్ట్రెయిట్ డ్రైవ్‌కు హ్యూస్ నోరెళ్లబెట్టాడు. మూడు దశాబ్దాల తర్వాత ఐపీఎల్ 2026లో ఈ తరం మేటి బౌలర్ల ముఖాల్లో మళ్లీ అలాంటి హావభావాలే కనిపిస్తున్నాయి. కారణం సరికొత్తగా దూసుకొచ్చిన మరో టీనేజర్ వైభవ్ సూర్యవంశీ! స్టార్క్, బుమ్రా, కమిన్స్, హేజిల్‌వుడ్, ఎంగిడిడ ఇలా బౌలర్ ఎవరైనా, ఎంతటి పేరున్నా ఈ బీహార్ బుడ్డోడు.. కాదు కాదు బుల్డోజర్ ఎవ్వరినీ వదలడం లేదు. మైదానంలో అతడు సాగిస్తున్న పరుగుల వేట, సృష్టిస్తున్న విధ్వంసం సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో మరో స్థాయికి చేరింది. మెగా లీగ్‌లో వరల్డ్ క్లాస్ బౌలర్లకు నిద్రలేకుండా చేస్తున్న ఈ కుర్ర సంచలనం సాంకేతిక నైపుణ్యం, మానసిక పరిణతిపై నమస్తే తెలంగాణ ప్రత్యేక కథనం..తెలంగాణ సమాచారం బలం ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ బ్యాట్ నుంచి సిక్సర్ల సునామీ కురుస్తోంది. ఏకంగా 53 సిక్సర్లు బాదడం, ఒకే సీజన్‌లో 50 సిక్సర్ల మైలురాయిని దాటిన భాతర తొలి ఆటగాడిగా నిలవడం సామాన్యమైన విషయం కాదు. దీనికి అసాధారణమైన కండ బలం, విస్ఫోటక శక్తి అవసరం. 2012లో క్రిస్ గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును అధిగమించడానికి కేవలం 6 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్లలో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికంగా 236.32 స్ట్రయిక్ రేట్‌తో సూర్యవంశీ దూసుకుపోతున్నాడు. పవర్‌ప్లేలోనే 37 సిక్సర్లు బాదడం అతడి పవర్‌కు నిదర్శనం. అతని బలం కేవలం చేతుల్లోనే లేదు. షాట్ ఆడేప్పుడు అతని మణికట్టు వేగం అమోఘం. నైపుణ్యం. సూర్యవంశీ కొడుతున్న సిక్సర్ల గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు, కానీ అతని ఆట పునాది బలమైన టెక్నిక్‌తో నిర్మితమైంది. చాలా మంది పవర్ హిట్టర్లలా కాకుండా, ఈ లెఫ్ట్ హ్యాండర్ బంతిని ఆడే సమయంలో తన తలని ఎంతో స్థిరంగా ఉంచుతున్నాడు. మయాంక్ యాదవ్ వంటి బౌలర్లు 145-150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసురుతున్నా.. సూర్యవంశీ కంగారు పడకుండా ఆ వేగాన్నే తనకి అనుకూలంగా మార్చుకుంటున్నాడు. ఎక్స్‌ట్రా కవర్ మీదుగా అతను ఆడే షాట్లకు మైక్రో సెకన్ల టైమింగ్ అవసరం. ఇక వికెట్ కీపర్ తల మీదుగా ఆడే ర్యాంప్ షాట్ ఏదో కంగారులో ఆడే స్కూప్ షాట్ లాగా కాకుండా.. బ్యాట్ ఫేస్ నేరుగా ఉంచి అత్యంత వేగవంతమైన బంతిని తెలివిగా డైరెక్షన్ మార్చే ఒక అద్భుతమైన కళలా కనిపిస్తోంది. బంతి వేగాన్ని వాడుకుంటూ.., తల కదలకుండా అతడు ఆడే షాట్లు క్లాసిక్ టెక్నిక్‌ను తలపిస్తున్నాయి. నిర్భయం వైభవ్ బ్యాటింగ్‌లో ఓ మేటి క్రికెటర్‌లోని డేరింగ్.. నిర్భయత్వం కనిపిస్తుంది. తను క్రీజులోకి వచ్చిన తర్వాత ఎదురుగా ఉన్న బౌలర్ చేతిలో బంతిని తప్ప ఆ వ్యక్తి ఎవరనేది అతనికి అనవసరం.స్టార్క్, బుమ్రా, కమిన్స్, లక్నో పేస్ దళం.. ఇలా ప్రతి ఒక్కరికీ అతను ఒకే రకమైన ట్రీట్‌మెంట్ ఇచ్చాడు. బౌలర్ లెంగ్త్‌లో చిన్న పొరపాటు చేసినా బంతిని నేరుగా స్టాండ్స్‌లోకి పంపుతున్నాడు. గత మ్యాచ్‌లో ఒక్కసారి గేర్ మార్చాక.. ఆకాష్ సింగ్ ఓవర్లో 26 పరుగులు, మయాంక్ యాదవ్ ఓవర్లో 29 పరుగులు రాబట్టి లక్నో బౌలర్లు ఊపిరి సలపకుండా చేశాడు.

## 1,788 మ్యాచ్‌లు 2026-27 దేశవాళీ సీజన్ షెడ్యూల్ విడుదల చేసిన బీసీసీఐ

న్యూఢిల్లీ :



దేశవాళీ క్రికెట్ 2026-27 సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం ప్రకటించింది. ఆగస్టు 23న ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీతో ఈ మెగా సీజన్‌కు తెరలేవనుంది. ఏజ్ గ్రూప్, సీనియర్ విభాగాల్లో కలిపి ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో ఏకంగా 1,788 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆధునిక క్రికెట్ అవసరాలకు అనుగుణంగా అండర్-23 వైట్ బాల్ టోర్నమెంట్‌తో పాటు ఇంటర్ యూనివర్సిటీ విజ్జీ ట్రోఫీని ఇకపై టీ20 ఫార్మాట్ లో నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుంది. దేశవాళీ క్యాలెండర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీని క్రికెటర్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా రెండు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత లీగ్ మ్యాచ్‌లు అక్టోబర్ 11 నుంచి నవంబర్ 5 వరకు (నాలుగు రౌండ్లు) జరుగుతాయి.. ఆ తర్వాత పరిమిత ఓవర్ల టోర్నీలైన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 (నవంబర్ 14- డిసెంబర్ 6), విజయ్ హజారే వన్డే ట్రోఫీ (డిసెంబర్ 14-జనవరి 8) ముగిశాక.. జనవరి 17 నుంచి మార్చి 3 వరకు రంజీ ట్రోఫీ రెండో విడత (నాకౌట్ సహా) జరగనుంది. డిసెంబర్‌లో జరిగే ఐపీఎల్ వేలానికి ముందే ముస్తాక్ అలీ టోర్నీ ముగిసేలా షెడ్యూల్ చేయడంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల స్కౌట్లకు యువ ప్రతిభను గుర్తించే మంచి అవకాశం లభించనుంది. ఇక పాఠశాల విద్యార్థులైన క్రీడాకారులు తమ వార్షిక, బోర్డు పరీక్షలకు సిద్ధమవడానికి వీలుగా ఫిబ్రవరి-మార్చిలో జరిగే విజయ్ మర్చంట్ ట్రోఫీ (అండర్-16) నవంబర్- జనవరి మధ్యలోనే పూర్తయ్యేలా బీసీసీఐ షెడ్యూల్ చేసింది.

# బిజినెస్

## భారత్‌కు బైబై.. టాప్-10 బ్లూచిప్ స్టాక్స్‌లో తగ్గుతున్న ఎఫ్ఐఐ వాటాలు



భారతీయ స్టాక్ మార్కెట్లలోని పెట్టుబడులను క్రమేణా తగ్గించుకుంటున్నారు. ముఖ్యంగా పెద్ద సంస్థల్లో పెద్ద ఎత్తున వాటాలను దించుకుంటుండటం గమనార్హం. ఈ క్రమంలోనే టాప్-10 కంపెనీల్లో ఒకప్పుడు నిర్ణయాత్మక స్థాయిలో ఉన్న ఎఫ్ఐఐల పెట్టుబడుల పరిమాణం.. ఇప్పుడు సగానికి హరించుకుపోయింది. 2022 మార్చిలో టాప్-10 స్టాక్స్‌లో ఎఫ్ఐఐల వాటా 40.80 శాతంగా ఉండేది. ఈ ఏడాది మార్చిలో అది 21.20 శాతానికి దిగజారింది. 14 ఏండ్ల కనిష్ఠానికి.. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన సంస్థల్లో ఎఫ్ఐఐల వాటాలు 14 ఏండ్ల కనిష్ఠాన్ని తాకుతూ దాదాపు 14.70 శాతానికి పతనమయ్యాయి. కొన్నేండ్ల క్రితం సుమారు 18 శాతంగా ఉండేవి. అలాగే ఎమ్ఎస్‌సీఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్ 12 శాతానికిపైగా క్షీణించింది. రెండేండ్ల క్రితం 20 శాతానికిపైగా ఉండేది. ఇక దేశీయ అగ్రశ్రేణి సంస్థల నుంచి తమ పెట్టుబడులను వెనుకకు తీసుకుంటున్న ఎఫ్ఐఐలు.. ఇక్కడి మధ్య, చిన్న శ్రేణి సంస్థల్లోకి వాటిని తీసుకొచ్చిన దాఖలాలూ అంతంతమాత్రమేనని ట్రస్ట్‌లైన్ హోల్డింగ్స్ సీఈవో ఎన్ అరుణగిరి అంటున్నారు. అయితే ఈ పెట్టుబడులను విదేశాల్లోని సంస్థలకు మళ్లించేందుకు ఆసక్తి చూపుతున్నట్టు చెప్పారు. కాగా, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి దూరంగా జరుగడం మొదలుపెట్టిన ఎఫ్ఐఐలు.. ఇప్పుడు అమెరికా-ఇరాన్ వార్‌తో మరింత త్వరగా బయటపడేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం. ఐటీ, ఫైనాన్స్ ధమాల్ ఈ ఏడాది మార్చితో ముగిసిన నాలుగేండ్లలో ఎఫ్ఐఐలు దూరం పెట్టిన టాప్-10 భారీ కంపెనీల షేర్లలో ఐటీ, ఆర్థిక రంగ సంస్థలే ఎక్కువగా ఉన్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లలో వాటాలు 7.70 శాతం తగ్గాయి. ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్‌ల్లో ఎఫ్ఐఐ వాటాలు 6.60 శాతం పడిపోయాయి. ఇక డాలర్‌తో పోల్చితే దిగజారుతున్న రూపాయి మారకం విలువ సైతం ఎఫ్ఐఐలను పెట్టుబడుల ఉపసంహరణ వైపునకు నడిపిస్తున్నది. 2022 మార్చి నుంచి 2026 మార్చి మధ్య నిఫ్టీ రాబడులు కేవలం 35 శాతంగానే ఉన్నాయి. ఎస్అండ్‌పీ 500లో 60 శాతానికిపైగా రిటర్న్స్ వచ్చాయి. దీంతో భారతీయ ఈక్విటీల కంటే విదేశీ ఈక్విటీలే నయమన్న భావన ఎఫ్ఐఐల్లో బలపడుతున్నది. మోదీ మెలోడీతో పార్లే షేర్లు జూమ్. పార్లే ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మదుపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. కంపెనీ షేర్ వాల్యూ గరిష్ఠంగా 5 శాతానికి ఎగిసి అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. రూ.5.25గా నమోదైంది. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఇటలీ ప్రధాని మెలోనీకి బహుమతిగా మెలోడీ చాక్లెట్ల ప్యాకెట్ ఇవ్వడమే కారణం. ఇరువురు పేర్లను కలిపితే వచ్చే ఆ సంక్షిప్త రూపానికి దగ్గరగా ఆ చాక్లెట్ల పేరుండటం, వాటిని పార్లే ప్రొడక్ట్స్ కంపెనీ తయారు చేస్తుండటం కలిసొచ్చింది. కొసమెరుపు ఏంటంటే పార్లే ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు, పార్లే ప్రొడక్ట్స్ కంపెనీకి సంబంధమే లేకపోవడం. మదుపర్లు భ్రమపడి ఎగబడి కొనేశారు. పార్లే ఇండస్ట్రీస్ లిమిటెడ్.. ఇన్‌ఫ్రా, రియల్టీ, పేపర్, వేస్ట్ పేపర్ దాని అనుబంధ ఉత్పత్తుల తయారీ వ్యాపారంలో ఉన్నది. ఇక పార్లే ప్రొడక్ట్స్ నుంచి వస్తున్న ఉత్పత్తుల విషయానికొస్తే.. మెలోడీ, కచ్చా మ్యాంగో బైట్ చాక్లెట్లతోపాటు పార్లే-జీ, మొనాకో, క్రాక్‌జాక్, హైడ్ అండ్ సీక్ బిస్కట్లను తయారు చేస్తున్నది. ఈ సంస్థ స్టాక్ మార్కెట్లలో నమోదు కాలేదు.

## రుణాలు చెల్లించని వారి పట్ల బ్యాంకులు, రికవరీ ఏజెంట్ల తీరుపై రిజర్వ్ బ్యాంక్ తీవ్ర ఆగ్రహం

ముంబై, మే 21:




రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని (డిఫాల్టర్లు) కస్టమర్లను వేధించే బ్యాంకులు, రికవరీ ఏజెంట్ల తీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్సనల్ లోన్, కార్ లోన్ లేదా హోమ్ లోన్ బకాయిలను వసూలు చేయడానికి కస్టమర్ల మొబైల్ ఫోన్లను డిసేబుల్ చేయడం లేదా వాటి పనితీరును నిలిపివేయడం వంటి పద్ధతులకు స్వస్తి పలకాలని ఆర్బీఐ తాజాగా ప్రతిపాదించింది. ఈ మేరకు రికవరీ ఏజెంట్ల ప్రవర్తన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కఠినమైన మార్గదర్శకాలతో కూడిన ముసాయిదాను విడుదల చేసింది.దీనికి సంబంధించిన ముఖ్యమైన నిబంధనలు, నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 1. మొబైల్ ఫోన్ బ్లాకింగ్‌పై ఆంక్షలు. సాధారణ రుణాల (పర్సనల్, హోమ్, కార్ లోన్స్) వసూళ్ల కోసం కస్టమర్ల ఫోన్లను లేదా టాబ్లెట్లను టెక్నాలజీ ద్వారా బ్లాక్ చేయడానికి వీల్లేదు. అయితే, ఒకవేళ సదరు మొబైల్ ఫోన్‌ను సదరు బ్యాంక్ ఇచ్చిన లోన్ ద్వారానే కొనుగోలు చేసి ఉంటే, దాన్ని బ్లాక్ చేయడానికి బ్యాంకుకు అనుమతి ఉంటుంది.. 90 రోజుల గడువు: లోన్ ఈఎంఐ చెల్లించకుండా 90 రోజులు దాటిపోయి, బ్యాంకు నోటీసులు ఇచ్చినప్పటికీ కస్టమర్ స్పందించకపోతేనే ఫోన్ బ్లాక్ చేయాలి. అత్యవసర సేవలకు ఫీచర్లు, ప్రభుత్వ పబ్లిక్-సేఫ్టీ నోటిఫికేషన్లు వంటి అత్యవసర సేవలను నిలిపివేయకూడదు. 2. ఆలస్యమైతే కస్టమర్‌కు గంటకు రూ. 250 పరిహారం. కస్టమర్ బకాయిలను చెల్లించిన వెంటనే , గరిష్టంగా ఒక గంట లోపు మొబైల్ ఫోన్‌పై విధించిన ఆంక్షలను బ్యాంకులు తొలగించాలి. గంటలోపు అన్‌లాక్ చేయకపోయినా.. బ్యాంకు కస్టమర్‌కు గంటకు రూ. 250 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. 3. రికవరీ ఏజెంట్ల వేధింపులకు చెక్ కస్టమర్లను సామాజిక తిట్టడం. సోషల్ మీడియాలో కస్టమర్ల ఆడియో/వీడియో రికార్డింగులు లేదా వ్యక్తిగత వివరాలను పోస్ట్ చేయడం.మొబైల్ లేదా సోషల్ మీడియా యాప్స్ ద్వారా అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడం.కస్టమర్లకు పరిమితికి మించి మితిమీరిన కాల్స్ లేదా మెసేజ్‌లు చేయడం.4. రికవరీ కాల్స్ రికార్డింగ్ తప్పనిసరిబ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు రికార్డు చేయాలి. అలాగే ఆ కాల్స్‌లో ఏం మాట్లాడారనే (ఆడియో/టెక్స్ట్) కంటెంట్‌ను కూడా భద్రపరచాలి. బ్యాంకులకు ప్రత్యేక రికవరీ పాలసీ ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. అమలు ఎప్పటి నుంచి ఈ సవరించిన నిబంధనలను అక్టోబర్ 1, 2026 నుంచి అమలు చేయాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. ఈ ముసాయిదాపై స్టేక్‌హోల్డర్లు, సాధారణ ప్రజలు తమ అభిప్రాయాలను, సలహాలను మే 31 వరకు తెలియజేయవచ్చు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కోఆపరేటివ్ బ్యాంకులు, కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి.

# క్రైమ్ థ్రిల్లర్‌గా బాబీ డియోల్

## ‘బందర్’ -ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్. ‘యానిమల్’ సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే ‘ప్లేబాయ్’ పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

# అందీ అందని అందం



డైరెక్టర్ సతీష్ కాసెట్టి తన కొత్త థ్రిల్లర్ మూవీ ‘మరీచిక’తో మరోసారి తెలుగు ప్రేక్షకులను ఆకట్టు కోవడానికి సిద్ధమయ్యారు. రెజీనా కసాండ్రా, అనుపమ పరమేశ్వరన్, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 29న థియేటర్లలో భారీ ఎత్తున విడుదలకు సిద్ధమవుతోంది. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, మేఘా చిలక నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ సినిమా నుంచి బుధవారం ‘అందీ అందని అందం’ అనే పాటను విడుదల చేశారు. విరాజ్ అశ్విన్, రెజీనా కసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ మధ్య ఉండే అనుబంధాన్ని ఈ పాట తెలియజేస్తోంది. ఈ మధురమైన పాటను కార్తీక్, శ్వేతా మోహన్ ఆలపిం చారు. గేయ రచయిత లక్ష్మీ భూపాల ఈ పాటకు అర్థవంతమైన, హృదయాన్ని తాకేలా చక్కటి సాహిత్యాన్ని అందించారు. ఇళయరాజా మరోసారి తన అద్భుతమైన సంగీత ప్రతిభను చూపించారు. ఈ పాటలో ముగ్గురు ప్రధాన పాత్రల మధ్య ఉన్న స్నేహం, ప్రేమ, భావోద్వేగ క్షణాలను ఎంతో అందంగా చూపించారు అని చిత్ర యూనిట్ తెలిపింది.

# ‘డ్రాగన్’ పార్ట్-2పై మొదలైన చర్చలు

## -ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ మూవీ కోసం భారీ ప్లాన్



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం డ్రాగన్ ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచేసింది. ముఖ్యంగా ఎన్టీఆర్ మాస్ లుక్, డార్క్ టోన్, విజువల్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే సినిమా తొలి భాగం విడుదలకు ఇంకా దాదాపు ఏడాది సమయం ఉండగానే, ఇప్పుడు ఇండస్ట్రీలో మరో ఆసక్తికర చర్చ మొదలైంది. అదే డ్రాగన్ పార్ట్-2 గురించి. చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాకపోయినా, సోషల్ మీడియా మరియు సినీ వర్గాల్లో ఈ సినిమా రెండు భాగాలుగా రాబోతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సమాచారం ప్రకారం, కథ చాలా పెద్ద స్థాయిలో ఉండటంతో దర్శకుడు ప్రశాంత్ నీల్ దీనిని రెండు భాగాలుగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, పార్ట్-1తో పాటు పార్ట్-2కు సంబంధించిన షూటింగ్‌ను కూడా సమాంతరంగా పూర్తి చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే ప్రశాంత్ నీల్ తన గత చిత్రాల్లో భారీ స్కేల్ కథలను తెరపై అద్భుతంగా చూపించారు. దీంతో డ్రాగన్ విషయంలో కూడా ఆయన మరింత పెద్ద యూనివర్స్‌ను ప్లాన్ చేస్తున్నారనే వార్తలు ఆసక్తిని పెంచుతున్నాయి. గతంలో సలార్ విషయంలో అనుసరించిన వ్యూహం మాదిరిగా రెండు భాగాల షూటింగ్‌ను ఒకేసారి పూర్తి చేసి, తక్కువ గ్యాప్‌లో విడుదల చేసే అవకాశాలపై కూడా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం, డ్రాగన్ పార్ట్-1ను జూన్ 11, 2027న విడుదల చేయాలని భావిస్తున్నారట. అదే విధంగా పార్ట్-2ను ఆరు నెలల వ్యవధిలోనే, అంటే డిసెంబర్ 2027లో విడుదల చేసేలా ప్రణాళికలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.మరోవైపు సినిమాలోని కథాంశం కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆఫ్ఘనిస్థాన్ 1967 బ్యాక్‌డ్రాప్ నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ వరకు కథ సాగుతుందని, ఇందులో భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఎక్కువ ప్రాధాన్యం ఉండబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. కథ పరిధి కారణంగానే ఒకే భాగంలో చూపించడం కష్టంగా మారిందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక పాత్ర కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా మేకోవర్ అయినట్లు సమాచారం. పార్ట్-1 కోసం లీన్ లుక్‌లో కనిపించిన ఆయన, పార్ట్-2 కోసం మళ్లీ ఫిజిక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి బల్క్ అవుతున్నారనే ప్రచారం సాగుతోంది.

# రెండు ఓటీటీల్లో ఒకేసారి అన్‌కట్ వెర్షన్‌తో రాబోతున్న ‘ధురంధర్’ -2



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో బాక్సాఫీస్ వద్ద రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లతో సరికొత్త చరిత్ర సృష్టించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో వచ్చి బాక్సాఫీస్ వద్ద రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లతో సరికొత్త చరిత్ర సృష్టించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ (ఐప్త్రబతీఖఅస్త్రుఖతీ) ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో డిజిటల్ రిలీజై భారీ వ్యూస్‌తో దూసుకుపోతున్న ఈ క్రేజీ మూవీ సెకండ్ పార్ట్ భారతీయ ప్రేక్షకులకు త్వరలోనే అందుబాటులోకి రానుంది. జూన్ 4వ తేదీ రాత్రి 7 గంటల నుంచి ‘జియో హాట్‌స్టార్’ వేదికగా ‘ధురంధర్ 2’ స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఈ నేపథ్యంలోనే భారతీయ ప్రేక్షకులకు మరో సర్ప్రైజ్‌ను ఇచ్చింది చిత్రబృందం. ఈ సినిమా మొదటి భాగానికి సంబంధించిన అన్‌కట్ వెర్షన్‌ను డిజిటల్ వేదికలపైకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. మే 22 నుంచి నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్ రెండింటిలోనూ ఒకే రోజున ఈ అన్‌కట్ వెర్షన్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపింది.

# మెగా 158 లాంచ్ ఈవెంట్‌కి రామ్ చరణ్ మిస్సింగ్

## -అభిమానుల్లో అనుమానాలు రేకెత్తిస్తున్న గైర్హాజరు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు కొల్లి బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మెగాస్టార్ కెరీర్ 158వ చిత్రం నేడు ఘనంగా ప్రారంభమైంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ‘వాల్తేరు వీరయ్య’ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని నిర్మాత కే వెంకట నారాయణ తెలుగులో తన తొలి ప్రాజెక్ట్‌గా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా ముహూర్త కార్యక్రమాన్ని చిత్ర బృందం ఎంతో వైభవంగా నిర్వహించింది. టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు, సినీ పెద్దలు ఈ వేడుకకు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించి ముందుగా వచ్చిన అప్‌డేట్స్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా హాజరవుతారని వార్తలు రావడంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ముఖ్యంగా మెగా అభిమానులు చిరంజీవి-చరణ్- పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై కనిపించే క్షణాల కోసం ఆసక్తి చూపించారు. కానీ అనూహ్యంగా ఈ వేడుకలో రామ్ చరణ్ కనిపించకపోవడం అభిమానులను




కొంత నిరాశకు గురిచేసింది. దీంతో సోషల్ మీడియాలో “చరణ్ ఎందుకు రాలేదు?” అనే చర్చ మొదలైంది. ఆయన గైర్హాజరుకు అసలు కారణం ఏమిటన్న దానిపై అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు.ప్రస్తుతం రామ్ చరణ్ తన తాజా చిత్రం ‘పెద్ది’ ప్రమోషన్లలో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో వరుస ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఆయన షెడ్యూల్ కారణంగానే ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయి ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం వెలువడలేదు. అయితే రామ్ చరణ్ కూడా ఈ వేడుకలో పాల్గొని ఉంటే మెగా అభిమానులకు అది మరింత ప్రత్యేక క్షణంగా నిలిచేదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ మెగాస్టార్ కొత్త సినిమా ప్రారంభం కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మాత్రం తగ్గలేదు. ఇక మెగాస్టార్ 158వ చిత్రం కథ, నటీనటులు, ఇతర సాంకేతిక వివరాలపై త్వరలో మరిన్ని అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ నుంచి వచ్చే ప్రతి అప్‌డేట్‌పై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com